జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట రూరల్, డిసెంబరు 31, ప్రభాతవార్త : జిల్లా ప్రజలకు కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి మంగళవారం ఒక ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025 నూతన సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన చివరి కుటుంబంవరకు చేరేలా అధికారుల సమిష్టికృషితో ముందుకు వెళ్తామన్నారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితంలో అనందం వెల్లివిరియాలన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిపి డాక్టర్ అనురాధ

జిల్లా ప్రజలకు సీపీ డాక్టర్ అనురాధ మంగళవారం ఒక ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఆలోచనలతో యువత ముందడుగు వేయాలన్నారు. ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగు నింపాలని అకాంక్షించారు.

బుడమయ్యకుంటను సందర్శించిన ఎఇఇ

హత్నూర డిసెంబరు 31 ప్రభాతవార్త : హత్నూర మండలం తుర్కలఖనాపూర్ గ్రామం పరిధిలోని బుడమయ్య కుంటను హత్నూర ఎఇఇ భూపుత్ర సందర్శించారు. ఇక్కడ నుండి అక్రమంగా నల్లమట్టి తరలిస్తున్నారని ఫిర్యాదులు రావడంతో కుంటను సందర్శించినట్లు ఎఇఇ తెలిపారు. నల్లమట్టి రవాణ జరుగుతున్న విషయాన్ని గుర్తించామని, నివేదికను జిల్లా అధికారులకు అందజేయనున్నట్లు ఎఇఇ భూపుత్ర తెలిపారు.

కుంటను సందర్శించిన ఎఇఇ భూపుత్ర

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

సిద్దిపేట రూరల్, డిసెంబరు 31, ప్రభాతవార్త : ప్రజలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆనందకరమైన జీవితం గడపాలన్నారు. విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలు ఎంచుకొని వాటిని చేరుకునేలా ఒక ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేద్దాం

సిసిఎస్ ఎసిపి యాదగిరి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

మాట్లాడుతున్న సిసిఎస్ ఎసిపి యాదగిరి

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని నోడల్ అధికారి సిసిఎస్ ఎసిపి యాదగిరి అన్నారు. సీపీ కార్యాలయంలో మంగళవారం సీపీ ఆదేశాల మేరకు కేర్ టేకర్స్ పోలీసు అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలబాలికలతో భిక్షాటన చేయించిన పనిలో పెట్టుకున్న వ్యక్తులపై నిఘా పెట్టాలన్నారు. 18 ఏళ్లలోపు తప్పిపోయిన లేదా వదిలివేయబడిన పిల్లలు, బాలకార్మికులుగా పనిచేస్తున్న పిల్లలు ఉన్నట్లయితే వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించాలని లేదా రిహాబిలిటేషన్ సెంటర్‌కు పంపించాలని సూచించారు. ఎవరైనా బలవంతంగా భిక్షాటన,వెట్టి చాకిరీ చేయించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకునేలా ప్రతి డివిజన్‌కు ఒక ఎస్ఐ,4 సిబ్బందిని నియమించడం జరుగుతుందన్నారు. పోలీసుశాఖ అత్యాధునిక టెక్నాలజీ దర్పన్ యాప్ ద్వారా పిల్లలను గుర్తించడం సులభతరం అవుతుందన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రజలు సహకరించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులతో పని చేయిస్తున్న వెట్టిచాకిరీ చేయిస్తున్న వెంటనే డయల్ 100 లేదా పోలీసు కంట్రోల్ రూం సెల్ 8712667100 ఫోన్ చేయాలన్నారు. సమావేశంలో కంట్రోల్ రూం సిఐ మల్లేష్‌గౌడ్, సిసిఆర్‌సి సిఐ రామకృష్ణ, మహిళా పోలీసు స్టేషన్ సీఐ దుర్గ, ఎస్ఐలు శ్రీనివాస్, ఇస్మాయిల్, అభిలాష్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో డ్రగ్స్ వినియోగాన్ని అంతం చేయాలి

సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

రోడ్డు ప్రమాదాలు, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగ నిషేధంపై అన్ని శాఖలు సమన్వయంతో అవగాహన సదస్సులను నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం రోడ్డు భద్రత కమిటీ, మత్తుపదార్థాల వినియోగ నివారణకు సంబంధిత పలు శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో డ్రగ్స్ సరఫరా వినియోగాన్ని ఎట్టి పరిస్థితుల్లో అంతం చేయాలన్నారు. సోషల్ మీడియాలో డ్రగ్స్ అవగాహన వీడియోల, ఫొటోలతో ప్రచారం చేయాలన్నారు. జిల్లాలోని బెల్టుషాపులపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇతర ప్రాంతాల నుంచి మత్తు పదార్థాలు తరలింపు జగరకుండా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. రహదారులపై డ్రంక్ అండ్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్‌లపై అధికారులు కఠినంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో అర్‌అండ్‌బి ఈఈ మనోహర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి, సిద్దిపేట ఎసిపి మధు,జిల్లా వైద్యాధికారి పల్వన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట

భూనిర్వాసితుడి ఆత్మహత్యా యత్నం

అడ్డుకున్న అధికారులు..పోలీసులు

హుస్నాబాద్‌రూరల్/అక్కన్నపేట, డిసెంబరు 31,ప్రభాతవార్త

గౌరవెల్లి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసితుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించిన సంఘటన అక్కన్నపేటలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే గౌరవెల్లి ప్రాజెక్టులో ముంపుకు గురైన తన భూమికి ఇప్పటి వరకు నష్టపరిహారం రాలేదని అదే గ్రామానికి చెందిన నందరపు సంపత్ అనే భూనిర్వాసితుడు కార్యాలయం ఎదుట పురుగుల మందు తాగే ప్రయత్నం చేస్తుండగా గమనించిన అధికారులు.. పోలీసులకు సమాచారం అందించి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాసితుడు మాట్లాడుతూ భూనిర్వాసితుల లిస్టులో తన పేరు వచ్చిందని అధికారులు తన సంతకం కూడా తీసుకుని ఐదేళ్లు గడుస్తున్నా పరిహారం అందించకుండా కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారని ఆవేదన వెల్లబోసుకున్నాడు. తనకు పరిహారం అందించకుంటే తనకు చావే శరణ్యమని ఆందోళన వ్యక్తం చేశాడు.గతంలో ఇక్కడ తహసీల్ కార్యాలయంలో పనిచేసిన అధికారులు తనను మోసం చేశారని ఇప్పటికైనా తనకు రావాల్సిన పరిహారాన్ని అందించాలని తహసీల్దార్‌ను వేడుకున్నారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్ననిర్వాసితుడి అడ్డుకున్న అధికారులు

గడువు తేదీలోగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయాలి

-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

కొల్చారం, డిసెంబరు 31 ప్రభాతవార్త:

గడువు తేదీ లోపు ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. మంగళవారం కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా వివరాలను నమోదు చేస్తున్న తీరును కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. సర్వేలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇంటింటికీ వెళ్లి మొబైల్ యాప్ ద్వారా నమోదు చేస్తున్న వివారాలు, సంబంధిత డాక్యుమెంట్లను సేకరించి మొబైల్ యాప్ ద్వారా అడుగుతున్న ఆన్ని కాలమ్స్ కరెక్టుగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వేలో మూడు ఫొటోలు తీసుకోవడం జరుగుతుందని, ఒకటి ఇంటి యజమాని, రెండవది ఇంటి లోపల, మూడవది బయట, సర్వేయర్ ఇంటి లోపల ఫొటో సరిగ్గా తీయకపోవడంతో స్వయంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ ఫొటో తీసి వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా జిల్లాలో 1 లక్ష 91 వేల దరఖాస్తులు ప్రజాపాలనలో పెట్టుకోవడం జరిగిందని, ఇప్పటి వరకు 72 శాతం సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగితా 38 శాతం గడువు తేదీలోపు పూర్తిచేయాలని సంబంధిత ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులలకు నిర్దేశం చేసి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సర్వేను సర్వేయర్‌లు ఎలాంటిపొరపాట్లు జరగకుండా సర్వే చేయాలని, సర్వే చేసేటప్పుడు ఇందిరమ్మ కమిటీ సభ్యుల సహాయ సహకారాలు తీసుకోవాలని, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తప్పకుండా ఈ సర్వేలో పాల్గొనాలని, సర్వేకు సంబంధించిన అవసరం ఉన్న డాక్యుమెంట్లను ఇంటి సభ్యులు చూపించి సర్వే సాఫీగా జరిగేందుకు సహకరించాలన్నారు. అలాగే మున్సిపాలిటీల్లోనూ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే అనంతరం 5 శాతం ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్‌లు సూపర్ చెక్ చేయడం జరుగుతుందని, సర్వేలో పేరు, వివరాలు,ఫొటో తదితర వివరాలు సరిగ్గా ఉన్నాయా, లేదా చెక్ చేసిన తరువాత ప్రభుత్వానికి నివేదికలు పంపించడం జరుగుతుందని, ప్రభుత్వం ఆదేశాల మేరకు మొదటివిడతలో, రెండో విడతలో అర్హులు ఎంత మంది ఉన్నారో వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యే అవకాశం ఉంటుందని, ఈ సర్వేకు మీరందరూ సహకరించాలని ఆన్నారు. ఇందిరమ్మ కమిటీ, పంచాయతీ సెక్రటరీలు గడువులోగా సర్వే పూర్తి చేయాలన్నారు. కొల్చారం మండలం గ్రామాలలో సందర్శించి ఇప్పటి వరకు ఎన్ని నమోదు చేశారని అడిగి తెలుసుకొని, నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని, తొందరపాటుగా కాకుండా జాగ్రత్తగా తప్పులు జరుగకుండా నమోదు చేయాలని మొబైల్ యాప్‌లో నమోదు తీరును ప్రత్యక్షంగా పరిశీలించి, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టరు రాహుల్‌రాజ్ అడగగా, యాప్ స్పీడ్‌గానే ఉందని, ఫొటోలు సేవ్ అవుతున్నాయని సంబంధిత అధికారులు తెలిపారు. యాప్‌లో సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో ఈడీఎం సందీప్‌ను అడిగి సమస్యలను నివృత్తి చేసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట కొల్చారం ఎంపీడీవో కృష్ణవేణి, సర్వేయర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా వివరాలను స్వయంగా నమోదుచేస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

కష్టాలు అధిగమించి పై స్థాయిలకు ఎదగాలి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

సిద్దిపేట అర్బన్, డిసెంబరు 31, ప్రభాతవార్త:

మన్మోహన్ సింగ్, అబ్దుల్ కలామ్‌లాంటి వాళ్లు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారేనని.. కష్టాలు ఎప్పుడు ఉంటాయి వాటిని అధిగమించి పై స్థాయిలకు ఎదగాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట పీజీ హాస్టల్‌లో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ కిరోసిన్ దీపం కింద చదివి ప్రధాన మంత్రి స్థాయికి ఎదిగాడు..పదవుల కోసం ఆయన పోలేదు.. చదువే ఆయనకు పదవులు తెచ్చిపెట్టిందన్నారు. జీవితాల్లో ఏదైనా తిరిగి వస్తుంది కానీ సమయం తిరిగి రాదన్నారు. విద్యార్థుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని మీరు మాత్రం మంచిగా చదువుకోవాలన్నారు. యువత్ డ్రగ్స్‌కి దూరంగా ఉండాలన్నారు. పట్టుదల ఉంటే పేదరికం సమస్యలు అడ్డురావని మీ లక్ష్యం కోసం మీరు ప్రయత్నించాలని నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు. అంతకు ముందు సిద్దిపేట పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో విద్యార్థులకు వాటర్ ప్లాంట్‌ను అందజేశారు. సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని తడకపల్లిలో బిసి హాస్టల్ సందర్శించి విద్యార్థులతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకొని ముచ్చటించారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కాస్మోటిక్ చార్జీలు ఈ విద్యా సంవత్సరం నుంచి రావడం లేదని హరీష్‌రావుకు విన్నవించారు. హాస్టల్‌లో విద్యార్థులకు వేడి నీటి కోసం హీటర్ బిగిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు భాస్కర్,తడకపల్లి శ్రీనివాస్, నాగుల ప్రశాంత్, అల్లం ఎల్లం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హరీష్‌రావు

నేషనల్ అంబేద్కర్ అవార్డును అందుకున్న అబ్దుల్ రహీమ్

నాగల్‌గిద్ద, డిసెంబరు 31, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఏస్గి గ్రామానికి చెందిన అబ్దుల్ రహీమ్ అంబేద్కర్ పూలే సేవ సమితి సంస్థను స్థాపించి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించి చేస్తున్న సేవలను గుర్తించిన మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఎండి పి.శిరీషరెడ్డి హైదరాబాద్‌లోని బిఎం బిర్లా సైన్స్ మ్యూజియంలో అవార్డులను ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ మాట్లాడుతూ అబ్దుల్ రహీమ్ సేవలు ఎనలేనివన్నారు.అవార్డు అందుకున్న అబ్దుల్ రహీమ్‌కు ఆయా రాజకీయ పార్టీల నాయకులు, స్నేహితులు, అభిమానులు ప్రత్యేకంగా అభినందించారు.

అబ్దుల్ రహీమ్‌కు అవార్డును అందచేస్తున్న ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్

రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడి మృతి

హత్నూర డిసెంబరు 31 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్ఐ సుభాష్ తెలిపారు. దౌల్తాబాద్ గ్రామానికి చెందిన పిల్లముల్ల ప్రవీణ్ స్నేహితులు బోరమెల్ల జనార్ధన్, జనగామ హరీష్, జనగామ నర్సింలు పిల్లముల్ల అనిల్‌తో కలిసి గత శనివారం రాత్రి ఒంటిగంట సమయంలో దౌల్తాబాద్ నుంచి సంగారెడ్డికి కారులో వెళ్తుండగా మల్కాపూర్ శివారులోకి రాగానే, సంగారెడ్డి నుంచి ఎదురుగా వస్తున్న టిప్పర్ కారును ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న వారికి గాయాలయ్యాయని, వారిని చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారాని. తీవ్రంగా గాయపడ్డ పిల్ల మల్ల ప్రవీణ్‌కు మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించిగా సోమవారం సాయంత్రం ప్రవీణ్ మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. మృతుని తండ్రి వీరేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సుభాష్ తెలిపారు.

అయ్యప్పపడి పూజలో కాంగ్రెస్ నాయకులు

రామచంద్రాపురం, డిసెంబరు 31, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన సంగాంరెడ్డి పట్టణంలో మాజీ శాసన సభ్యులు తూర్పు జయప్రకాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అయ్యప్పస్వామి మహాపడి పూజ కార్యక్రమంలో రామచంద్రాపురంకు చెందిన కాంగ్రెస్ నాయకులు మనీష్‌గౌడ్, చిన్న ముదిరాజ్, అరుణ్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో నాయకులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

టీచర్ స్థానంలో వంటమనిషి భర్త

మెదక్ టెక్మాల్‌లో పాఠశాల భాగోతం

టేక్మాల్, డిసెంబరు 31, ప్రభాతవార్త:

ఆయన ఉదయాన్నే పాఠశాలకు వస్తాడు. విద్యార్థులను క్రమశిక్షణతో కూర్చొబెట్టి పాఠ్యాంశాలు బోధిస్తున్నట్లు వ్యవహరిస్తాడు. అయితే అతను ఉపాధ్యాయుడు కాదు. అదే పాఠశాలలో వంట మనిషిగా పనిచేస్తున్న మహిళ భర్త. మరి అసలు ఉపాధ్యాయుడు ఎక్కడంటే అధికారుల వద్ద సమాధానం లేదు. సదరు ఉపాధ్యాయుడు సకాలంలోనే కాదు ఒక్కొక్కసారి పాఠశాలకు కూడా రాలేనంత బిజీగా ఉంటారు. మెదక్ జిల్లాలోని టెక్మాల్‌లో ఎల్లుపేట కాంప్లెక్స్ పరిధిలోని దండువానికుంట ప్రాథమిక పాఠశాలలో నిత్యం జరిగే చోద్యమిది. ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయుడు సక్రమంగా విధులకు హాజరుకావడం లేదు. దీనితో ఇదే పాఠశాలలో వంట వండే మహిళ భర్త రాములు నాయక్ బడిపంతులు పాత్ర పోషిస్తున్నాడు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పడిపోతున్నాయని ఆరోపణలు వస్తుండగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఇలాంటి నిర్వాకానికి పాల్పడటం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయుడు సకాలంలో పాఠశాలకు వస్తున్నాడా? విద్యాబోధన జరుగుతుందా అన్న విషయంపై అధికారుల పర్యవేక్షణ ఏమాత్రం లేదనడానికి ఈ పాఠశాలలో జరుగుతున్న ఘటన ఉదాహరణగా నిలుస్తోంది. ఈ విషయంపై ఆరా తీయగా ఉపాధ్యాయుడు ప్రతి రోజూ 12 గంటల తరువాత వస్తారని అప్పటి వరకు రాములునాయక్ టీచర్ బాధ్యతలు కొనసాగిస్తాడని విద్యార్థులు చెబుతున్నారు. ఉపాధ్యాయుడి పాత్ర పోషిస్తున్న రాములునాయక్‌ను ప్రశ్నించగా టీచర్ వచ్చే వరకు తాను తరగతులు నిర్వహిస్తానని చెప్పాడు.

ఈ విషయం ఎల్లుపేట పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా ఉపాధ్యాయుడు ఆలస్యంగా వస్తున్నట్లు గాని, రావడం లేదని గాని తనకు ఎలాంటి సమాచారం అందలేదన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి పాఠశాలలో ఉపాధ్యాయుడు సకాలంలో వచ్చి పాఠ్యాంశాలు బోధించేలా చర్యలు తీసుకోవాలని, లేకపోతే పిల్లల భవిష్యత్తు అంధకారంగా మారుతుందని తల్లిదండ్రులు వాపోతున్నారు.

పాఠశాలలో ఉపాధ్యాయుని కుర్చీలో కూర్చున్న వంట మనిషి భర్త

సైలెన్సర్లను రోడ్డు రోలర్‌తో తొక్కిస్తున్న దృశ్యం

సైలెన్సర్ మారిస్తే వారిపై చట్టపరమైన చర్యలు

ట్రాఫిక్ ఎసిపి సుమన్‌కుమార్

సిద్దిపేట అర్బన్, డిసెంబరు 31, ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసు అధికారులు, సిబ్బంది కొద్దిరోజుల నుంచి అధిక శబ్దంవచ్చే సైలెన్సర్ వినియోగించే వాహనాలపై తనిఖీలు నిర్వహించి శబ్ద కాలుష్యాన్నిచ్చే 53 సైలెన్సర్లను స్వాధీనం చేసుకొని మంగళవారం ట్రాఫిక్ ఎసిపి సుమన్‌కుమార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో రోడ్డు రోలర్‌తో తొక్కించారు. ఈసందర్భంగా ట్రాఫిక్ ఎసిపి సుమన్‌కుమార్ మాట్లాడుతూ సైలెన్సర్ మార్పింగ్ చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనం కొనుగోలు చేసే సమయంలో ట్రాఫిక్, రోడ్డు, ఆర్టీఏ నిబంధనల ప్రకారం సైలెన్సర్ ఉంటుందన్నారు. కొంత మంది సైలెన్సర్లు మార్చి శబ్ద కాలుష్యం పెంచడం ఇతరులను భయాందోళనలకు గురిచేయడం జరుగుతుందన్నారు. సీపీ ఆదేశాల మేరకు సైలెన్సర్ మార్పు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు,ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. కొంత మంది యువకులు, వ్యక్తులు సాయంత్రం సమయంలో కోమటిచెరువు, ఎగ్బాల్‌మీనార్, నాసర్ పుర, రంగనాయకసాగర్, రూరల్ పోలీసు స్టేషన్ బైపాస్ రోడ్లలో బైక్ రైడ్స్ చేస్తున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు తెలుపుతున్న సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

అల్పాజోలం పట్టివేత, నిందితులకు రిమాండ్

జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 31, ప్రభాతవార్త : నిషేధిత అల్పాజోలం డ్రగ్స్‌ను అక్రమంగా రవాణ చేస్తున్న ముగ్గురుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలోని గుమ్మడిదల టోల్‌ప్లాజా వద్ద అనుమనాస్పదంగా వస్తున్న స్కూటర్‌ను తనిఖీ చేయగా 350 గ్రాముల నిషేధిత అల్పాజోలం లభించిందన్నారు. నిందితుడు దోల్లురి సాయిలు అలియాస్ రాజును అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా, అతనికి సరఫరాకు సహకరిస్తున్న అకోక్‌గౌడ్, నారాయణమూర్తిలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ చెన్నూరి రుపేష్ తెలిపారు. అసలు నిందితుడు పరారీలో ఉన్నాడని చెప్పారు. పట్టుకున్న అల్పాజోలం మార్కెట్ విలువ రూ. 3.5 లక్షలు ఉందన్నారు. సమావేశంలో ఆదనపు ఎస్పీ సంజీవ రావు, పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, జిన్నారం సిఐ నయిమోద్దిన్, సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు. అనుమానాస్పద రహస్య కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే 8712656777 నెంబర్‌కు సమాచారం అందించాలని ఎస్పీ, జిల్లా ప్రజలను కోరారు.

అక్రమంగా తరలుతున్న అల్పోజోలం పట్టివేత

-పోలీసుల అదుపులో కారు, ఇద్దరు నిందితులు

అక్రమంగా తరలుతున్న ఆల్పోజోలంను పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు

జహీరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త: ప్రభుత్వం నిషేధించిన 56.23 లక్షల విలువైన అల్పోజోలం(ఎన్‌డీపీఎస్ (డ్రగ్) టాబ్లెట్‌లు, కోడినెట్ సిరప్ బాటిళ్లను ఎక్సైజ్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. అల్పోజోలంను తరలిస్తున్న 40 లక్షల కారును, ఇద్దరు నిందితులను ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కర్ణాటకనుంచి హైదరాబాద్‌కు తరలుతున్న కారులను ఆర్‌టిఏ చెక్ పోస్టు వద్ద తనిఖీ చేయగా కారులో అక్రమంగా తరలుతున్న 15.95 లక్షల విలువగల 7500 అల్పోజోలం టాబ్లెట్‌ను, 28 వేల రూపాయల విలువ గల 150 నిషేధిత కోడినెట్ సిరప్ బాటిళ్లను, 40 లక్షల వలువగల కారును స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా రవాణా చేస్తున్న ఎండీ అస్లమ్, ఎండి అలీమ్‌ఖాన్‌లను అరెస్టు చేసినట్లు మెదక్ అసిస్టెంట్ కమిషనర్ జి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పట్టబడిన అల్పోజోలం టాబ్లెట్‌లను డ్రగ్ ఇన్‌స్పెక్టర్లతో పరీక్షలు చేసినట్లు శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. అల్పోజోలం టాబ్లెట్‌లను పట్టుకున్న సీఐ సిహెచ్ చంద్రశేఖర్, ఎస్ఐ బి యాదయ్య, కానిస్టేబుళ్లలు కెపి సతీష్, జె.రమారావునాయక్, ప్రహ్లాద్‌రెడ్డి, డి వివేక్, ఖరీఫ్‌లు పట్టుకున్న వారిలో ఉన్నారు. అల్పోజోలం టాబ్లుట్‌లను పట్టుకున్న ఎక్సైజ్ అధికారులను సిబ్బందిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్‌రెడ్డి, మెదక్ డిప్యూటీ కమిషనర్ హరికిషన్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిలు అభినందించారు.

టిప్పర్‌ను ఢీకొన్న బైక్.. ఇద్దరు యువకుల దుర్మరణం

రామచంద్రాపురం, డిసెంబరు 31, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యవకులు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని తెల్లాపూర్‌లో సోమవారం రాత్రికి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... ఇంద్రారెడ్డి నగర్ కాలనీకి చెందిన హరీశ్(19), ఉస్మాన్ నగర్‌కు చెందిన బన్ని(20)లు ద్విచక్ర వాహనంపై తెల్లాపూర్ రోడ

స్వర గంభీరుడు కొంగర జగ్గయ్య

పురస్కారాలను ప్రదానం చేసిన దృశ్యం

చిక్కడపల్లి, డిసెంబరు 31 ప్రభాతవార్త: వాచకం లో స్పష్టత గళం లో గాంభీర్యం నటన లో సహజత్వం కొంగర జగ్గయ్య తెలుగు సినిమాకు వరం అని ప్రముఖులు పేర్కొన్నారు. మంగళ వారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లోని గుండవరపు హనుమంత రావు కళా వేదిక పై మానస ఆర్ట్స్ థియేటర్స్ అధినేత రఘుశ్రీ, త్యాగరాయ గానసభ నిర్వహణ లో ప్రముఖ నటుడు కొంగర జగ్గయ్య 88వ జయంతి సందర్భంగా ఆయన పేరిట ప్రతిభ పురస్కారాలు ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్య క్రమంలో భాగంగా శ్రీ కృష్ణ రాయబారం పౌరాణిక నాటకం లో శయనదృశ్యం ప్రదర్శనలో నటించిన కిషోర్ కుమార్, శ్రీనివాస్, సురేంద్ర నాథ్ లకు ప్రతిభ పురస్కారాలు బహుకరించి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ కవి టివి స్వామి మాట్లాడుతూ పౌరా ణిక పద్య నాటకాలు తెలుగు సంస్కృతి భాషా సంపద అన్నారు. సాహితీ కిరణం పత్రిక సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు అధ్యక్షత వహించిన సభలో సంస్థ అధ్యక్షుడు రామచంద్రరావు స్వాగతం పలికారు కవి రాఘుశ్రీ కార్యక్రమం నిర్వహించారు.

కార్మికులకు సత్వర న్యాయం అందించడానికి న్యాయవాదుల పాత్ర ఎంతో ఉంది

-కార్మిక శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ గంగాధర్

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పారిశ్రామిక ట్రిబ్యునల్ చైర్మన్ కోకా రాధ, ప్రిసైడింగ్ ఆఫీసర్ జివిఎన్.భరతలక్ష్మి , చిత్రంలో అసోసియేషన్ ప్రతినిధులు రఘురాంరెడ్డి తదితరులు

చిక్కడపల్లి, డిసెంబరు 31 ప్రభాతవార్త: కార్మికులకు సంబంధించి సత్వర న్యాయం జరిగే విధంగా కృషి జరగాలని పారిశ్రామిక ట్రిబ్యునల్ చైర్మన్ కోకా రాధ, లేబర్ కోర్టు ప్రిసైడింగ్ ఆఫీసర్ జివిఎన్.భరతలక్ష్మి అన్నారు. మంగళవారం బార్ అసోసియేషన్ ఆఫ్ లేబర్ కోర్టు అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు కె.రఘురాంరెడ్డి, ఎం.మధుసూధన్ ఆధ్వర్యంలో రూ పొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్-2025ను డాక్టర్ ఇ.గంగాధర్ ముఖ్యఅతిథిగా చైర్మన్ కోకా రాధ, ప్రిసైడింగ్ ఆఫీసర్ జివిఎన్.భరతలక్ష్మి ఆవిష్కరించి ప్రసంగించారు. సుదూర ప్రాంతాల నుంచి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పేద కార్మికులకు మానవతాదృక్పథంతో న్యాయసేవలు అందించాలని న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎం.కిరణ్‌కుమార్, కోశాధికారి బి.కిరణ్‌కుమార్, లై బ్రేరియన్ ఎం.సుబ్రహ్మణ్యం, కార్యవర్గసభ్యుడు డి.సత్యనారా యణ తదితరులు పాల్గొన్నారు. వివిధ రకాల కేసులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

లోక్‌దళ్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

సైఫాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త: నూతన సంవత్స రం-2025లో లోక్‌దళ్ పార్టీని రాష్ట్రంలో బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు తీవ్రంగా కృషి చేయాలని, వచ్చే ఎన్నికలలో పార్టీ పోటిచేస్తుందని భారత జాతీయ లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు కోరారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తేనే ప్రజలు లోక్‌దళ్ పార్టీలో చేరుతారని, ఈ విషయాన్ని నాయకు లు, కార్యకర్తలు దృష్టిలో ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజేష్, ఆంజనేయులు, రహెముతుల్లా, మహ్మద్ భాషా, అంజయ్య పాల్గొన్నారు

వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణానికి విరాళం

ఆలయ కమిటీ సభ్యులకు విరాళాన్ని అందజేస్తున్న జెట్టి అద్వై

నిజాంపేట్, డిసెంబర్ 31, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని మధురా నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అష్టలక్ష్మీ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణానికి భక్తులు ముందుకు రావడం ఆనందంగా ఉందని ఆలయ కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. మంగళవారం మధురానగర్ కాలనీకి చెందిన జెట్టి అద్వై రూ.1,01116 చెక్కు ను ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడంతో ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతలు వస్తురూపేనా, ధన రూపేణా సహకరించి ఆలయ నిర్మాణంలో పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు హేమంత్, విష్ణు వర్ధన్ రావు, లింగయ్య, రాంబాబు, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ

జానయ్యను సత్కరిస్తున్న హనుమంతరావు

నిజాంపేట్, డిసెంబర్ 31, ప్రభాతవార్త

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో మూడున్నర దశాబ్దాలుగా పనిచేస్తున్న బి.జానయ్య వయసురీత్యా ఉద్యోగ విరమణ చేసారు. వర్సిటిలో మంగళవారం ఏర్పాటు చేసిన పదవీ విరమణ సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య హనుమంత రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జానయ్యను సత్కరించారు. వారికి రావలసిన ఆర్థికపరమైన సొమ్మును చెక్కు ద్వారా అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగి తాను ఎంత కాలం పనిచేసాన్నది ముఖ్యం కాదని తన సంస్థకు ఎంత మేరకు సేవలందించాననే సంతృప్తి కలిగితే చాలునని అన్నారు. ఉద్యోగులు తమ విధులను, బాధ్యతలను గుర్తెరిగి పనిచేస్తేనే తన వృత్తి ధర్మాన్ని పాటించినవారు అవుతారని గుర్తు చేసారు. జానయ్యకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో విశ్వవిద్యాలయ ఉద్యోగ సంఘాల నాయకులు, వివిధ శాఖల అధిపతులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల సాధన కోసం ఐఎన్‌టియుసి కీలక పాత్ర

సైఫాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త: శ్రామిక వర్గానికి బలీయమైన గొంతుకైనా ఐఎన్‌టియుసిని బలోపేతం చేయడానికి కృషి చేయాలని కార్మిక వర్గానికి ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. హక్కులు సాధించడం కోసం, శక్తివంతమైన సాధనంగా ఐఎన్‌టియుసి నేడు దేశంలో కీలకపాత్ర పోషిస్తున్నదని స్పష్టం చేశారు. విఎస్టీ గుర్తింపు కార్మిక సంఘంకు జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన జి.సంజీవరెడ్డిని హైదరాబా ద్ జిల్లా ఐఎన్‌టియుసి కార్యవర్గం మంగళవారం కార్యాల యంలో ఘనంగా సత్కరించిన సందర్భంగా మాట్లాడారు. కార్మికుల శ్రమకు తగ్గ వేతనాలు, మెరుగైన పరిస్థితులు, సామాజిక న్యాయం అందించడానికి గత కే ంద్ర కాంగ్రెస్ ప్రభుత్వాలు 44 కార్మిక చట్టాలను తీసుకువచ్చి అమలు చేసిందని, నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆ చట్టాలను 4 కోడ్‌లుగా చేసి యాజమాన్యాలకు అనుకూ లంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. ఐఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జలమండలి కంగర్ యూనియన్ అధ్యక్షుడు మొగళ్ళ రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేం



సంజీవరెడ్డిని సత్కరిస్తున్న మొగళ్ళ రాజిరెడ్డి, నురేష్‌బాబు

ద్రమోదీ కార్మిక విధానాల వల్ల కార్మికుల జీవన స్థితిలో అంతరాయం కలుగుతున్నదని ఆరోపించారు. విభిన్న రంగాలలోని కార్మికుల హక్కులు, సంక్షేమం, రక్షణకై ఐఎన్‌టియుసి అనేక పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి నురేష్‌బా బు, కార్యనిర్వాహక అధ్యక్షుడు రామరాజు, అసోసియేట్ అధ్యక్షుడు భూమయ్య తదితరులు జి.సంజీవరెడ్డిని ఘనంగా సత్కరించారు.

జిహెచ్‌ఎంసి వద్ద బిజెపి కార్పొరేటర్ల నిరసన

గోషామహల్,డిసెంబర్ 31ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబా ద్‌లోని గోషామహల్ నియోజకవర్గంలో సక్రమంగా వీధిదీ పాలు వెలుగడంలేదని గోషామహల్ నియోజకవర్గానికి చెందిన బిజెపి కార్పొరేటర్లు రాకేష్‌జైస్వాల్,డాక్టర్ సురేఖ ఓంప్రకాష్‌బిస్వా,శశికళకృష్ణలతోపాటు బిజెపి నాయకులు కృష్ణ,నరహరి,రమేష్,నితిన్,అరవింద్,సందీప్,హరినాథ్‌ల తోకలసి ట్యాంక్‌బండ్‌లోని కమీషనర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున్న ఆందోళన చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహానగరంలో గోషామహల్ నియోజకవ ర్గంలోని పలు డివిజన్‌లల్లో గత కొద్ది నెలల నుంచి వీధిదీ పాలు వెలుగడంలేదని ఆందోళన వ్యక్తంచేశారు.రాత్రి వేళ్ల వీధిదీపాలు వెలుగక పోవడంతో వాహనాదారులు,ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు చెప్పారు.జిహెచ్‌ఎంసి ఎలక్ట్రిక్ విభాగంగా వీధి దీపాలు వెలుగచడంపూర్తిగా నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు దుయ్యబట్టారు.వీధిదీపాలు వెలుగక పోవడం మూలంగా వీధి కుక్కలురాత్రి వేళ్లలో వాహనాలపై వెళ్లే వాహనాదారులపై దాడులకు గురిచే స్తున్నట్లు చెప్పారు.అనేక మంది వీధికుక్కల బారీన పడిన

నగరంలో వీధిదీపాలు వెలగడం లేదని ఆందోళన చేస్తున్న గోషామహల్ నియోజకవర్గం బిజెపి కార్పొరేటర్లు

దాఖాలు ఉన్నట్లు ఆరోపించారు.ఇప్పటికైనా రాత్రివేళ్లలో వీధిదీపాలు వెలిగే విధంగా చూడాలని గ్రేటర్‌హైదరాబాద్ మున్సిపల్ కమీషనర్‌తోపాటు మేయర్‌ను డిమాండ్ చేశారు.ఆందోళన చేస్తున్న కార్పొరేటర్లు, బిజెపి నాయకు లను పోలీసులు అదుపులోకి బోలారం పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆహ్లాదానికి నెలవుగా పార్కుల సుందరీకరణ : జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి

శేరిలింగంపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ఆహ్లాదానికి నెలవుగా పార్కుల సుందరీకరణకు ప్రణాళికాబ ద్ధంగా కృషిచేస్తున్నట్లు శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఐటీ పరిశ్రమలు అధికంగా ఉన్న శేరిలింగంపల్లి జోన్‌లో మాల్స్,హాల్స్‌కు ప్రత్యామ్నాయం గా ఆహ్లాదాన్ని అందించేలా పార్కులను తీర్చిదిద్దుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ పరిధిలోని పలు పార్కులను జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి, అధికా ర బృందంతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అద్భుతమైన థీమ్‌లతో రూపొం దించిన పార్కులు జోన్‌కే ప్రత్యేకంగా నిలుస్తున్నాయ న్నారు. వాటి స్ఫూర్తితోనే కాలనీల లోని పార్కులను పూర్తి స్థాయిలో సుందరీకరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. వాకింగ్ ట్రాక్,చిన్నారులకు ఆటపరికరాలు, పచ్చదనం ,ప్రహారీగోడలపై అందమైన,వ్యాయామానికి స్ఫూర్తినిచ్చే చిత్రాల పేయింటింగ్ చేపడుతున్నామన్నారు. కాలనీలలోని ప్రతి పార్కును సుందరంగా తీర్చిదిద్దటం ద్వారా ఉదయం, సాయంత్రం వేళల్లో కాలనీ వాసులు ఆహ్లాదం కోసం సేదదీరేలా పార్కులను అందుబాటులోకి తీసుకువస్తున్నా మని జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. కాపూరి హిల్స్ పార్కులో మరమ్మత్తుల వేగం పెంచాలని, కాలనీ

శేరిలింగంపల్లి జోనల్ పరిధిలో పార్కులను పరిశీలిస్తున్న జడ్సీ ఉపేందర్‌రెడ్డి, అధికార బృందం

లో ఎస్‌బీఐ బ్యాంకు సమీపంలో అదనంగా పార్కు అభివృ ద్ధి కోసం అంచనాలు తయారు చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న పార్కులకు తోడు అదనంగా ఏర్పాటుకు అవకాశం ఉన్నచోట తప్పకుండా పార్కులను నిర్మించి వాటిని సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. కాలనీ సంఘాలు సైతం పార్కుల పరిశుభ్రతపై దృష్టి కేంద్రీకరిం చాలని, పరిసరాలు దుర్వినియోగం కాకుండా చూసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ మోహన్‌రెడ్డి, ఈఈ కేవీఎస్ఎన్ రాజు, నాగిరెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం : డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి

నార్సింగి, డిసెంబర్ 31 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో మౌళిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యతను ఇచ్చామని డిప్యూటీ మేయర్ పూలఎ ల్లి రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ శాంతినగర్‌లో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని చేతల్లో చేసి చూపించామని వివరించారు. హైదర్షాకోట్‌లోని ప్రతీ గల్లిలో సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజి, మంచినీటి పైప్‌లైన్, వీధి దీపాలు వేయించామని తెలిపారు. బండ్లగూడ కార్పొరేషన్‌లో హైదర్షాకోట్ గ్రామం ను అభివృద్ధిలో నెంబర్‌వన్‌గా నిలిపామాని పేర్కొన్నారు. అలాగే స్మశాన వాటికలు, పార్కులు, కమ్యూనిటీహాళ్లు, ఓపెనేజిమ్‌లను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చామన్నారు. ఎర్రకుంట చెరువు వద్ద కూడా అత్యంత సుందరమైన పార్కును, వాకింగ్ ట్రాక్‌ను, విశ్రాంతి భవన్‌ను నిర్మిస్తున్నామని, త్వరలోనే అది కూడా ప్రజలకు అందుబాటులో తీసుకు వచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. ఎవరు ఏ రకమైన

హైదర్షాకోట్ శాంతినగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న బండ్లగూడ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పి.రాజేందర్‌రెడ్డి

అభివృద్ధి చేసినా మన ప్రాంతం అభివృద్ధి చెందడం అన్నది ముఖ్యమని, శాశ్వతంగా నిలిచిపోయే అభివృద్ధి పనులు చేయించి ప్రజల మన్ననలు పొందేందుకు అహర్ని షలు పని చేస్తున్నామని డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. అభివృద్ధి పనులలో ఎక్కడా రాజీ పడలేద ని, కుల,మత,పార్టీలకు అతీతంగా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్ ముదిరాజ్, శివ తదితరులు ఉన్నారు.

బడ్జెట్ స్కూళ్ళను ప్రభుత్వం అదుకోవాలి

- ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం విజ్ఞప్తి.

-క్యారమ్స్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

అత్తాపూర్ డిసెంబరు31, ప్రభాతవార్త :

రాజేంద్రనగర్ మండల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజ మాన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీల్లో విద్యా ర్థులు ఎంతో ఉత్సాహం పాల్గొన్నారు. మంగళవారం సి క్ చావునీ లోని గురునానక్ హైస్కూల్లో నిర్వహించిన క్యారమ్స్ పోటీలను అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. ప్రభాకరాచారి, ప్రధాన కార్యదర్శి జి. శరవణ్ కుమా ర్ లు సంఘం కోశాధికారి ఎస్ఆర్.రజినీకాంత్, క్రీడా, సాంస్కృతిక కార్యదర్శులు వేణుగోపాల్, బోయ లక్ష్మణతో కలసి ప్రారంభించారు. సుమారు 500 మంది విద్యార్థినీ, విద్యార్థులు క్యారమ్స్ పోటీల్లో పాల్గొని తమలోని క్రీడా స్ఫూర్తిని చాటారు. ఈసందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ రాజేంద్రనగర్ మండల పరిధిలోని బడ్జెట్స్ స్కూల్స్ యాజమాన్యం ఏకతాటి పై ఉంటూ విద్యార్థుల్లో విద్యాభివృద్ధి తోపాటు, క్రీడా నైపుణ్యాన్ని, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికే ప్రైవేట్ పాఠశాలల అంతర క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ స్కూళ్ల కారణంగా బడ్జెట్ స్కూళ్ళకు తీరని అన్యాయం, నష్టం జరుగుతుందన్నారు. దీని పై ప్రభుత్వం ఆలోచించి బడ్జెట్ స్కూళ్ళను ఆదుకోవడానికి ప్రత్యేక చొరవ చూపాలని వారు కోరారు. విద్యాశాఖ ఆదేశాలను తూచ తప్పకుండా ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను పాటిస్తూ రాజేంద్రనగర్ మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలు కొనసాగేలా యాజమాన్య సంఘం ఎప్పటికప్పుడు కృషి చేస్తుందని తెలిపారు. తమ తమ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థినీ, విద్యార్థులకు చదువుతో పాటు క్రీడా, పోటీ తత్వ నైపుణ్యా లను పెంపొందించడానికి ఈ మండల స్థాయి ప్రైవేట్ పాఠశాలల అంతర క్రీడోత్సవాలు దోహం చేయాలనేదే తమ లక్ష్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ ఎ. యాదగిరి, కరస్పాండెంట్లు మధుసూధన్, కరుణాకర్, రాజేంద్రప్రసాద్, మహ్మద్ వాజిద్, శేషు, గురునానక్ స్కూల్ పిఈటి అమృతపాణి తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో బిసి బిల్లుకు కృషి చేయండి

-సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజాకు గుజ్జకృష్ణ వినతి

హైదరాబాద్, డిసెంబరు 31,ప్రభాతవార్త:

పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టిచట్ట సభల్లో బిసిలకు 50శాతం రిజర్వే షన్లు కల్పించే విధంగా కేంద్రంపై ఒత్తిడి తేవాలని బిసిసంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజాను కోరారు. ఈమేరకు హైదరాబాద్‌కు వచ్చిన రాజా నుమంగళవారం హిమా యత్‌నగర్‌లో మర్యాదపూ ర్వకంగా కలిసి వినతిపత్రం అంద జేశారు. ఈసందర్భంగా దేశవ్యా ప్తంగా బిసిలకు జరుగుతున్న అన్యా యాలను గుజ్జకృష్ణ వివ రించారు. కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ, జనగణ నలో కులగణన, బిసి ఉద్యోగుల కు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, ఎస్సీ,ఎస్టీల మాదిరిగానే బిసిలకు బిసియాక్ట్ వంటి అంశాలపై చర్చించారు. ఈకార్యక్రమంలో నాయకులు నందగోపాల్, ఉద య్‌నేత, రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తల్లారి మల్లేష్

- వైస్ చైర్మన్‌గా కావలి చంద్రశేఖర్

-నూతన పాలకమండలి సభ్యులను ఘనంగా సత్కరించిన అధికారులు, వ్యాపారులు

మెహిదీపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త : గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కొలువుదీరింది. నూతన పాలకమండలి చైర్మన్ గా రంగారెడ్డి జిల్లా గండిపేట మండల్ ఖానాపూర్ గ్రామానికి చెందిన తల్లారి మల్లేష్ నియ మితులైనారు. వైస్ చైర్మన్‌గా కావలి చంద్రశేఖర్‌లతో పాటు 12 మంది సభ్యులతో కూడిన పాలకమండలి మంగళవారం మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్ నాయ క్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలను స్వీకరిం చారు. 1. షేక్ మహమ్మద్ మునీర్ హమ్మద్, 2. కురవ పాండు, 3. జె. లక్ష్మారెడ్డి,4.బండారి శంకర్, 5. బొక్క ప్రహ్లాద్ రెడ్డి, 6. మహమ్మద్ అబ్దుల్ వసీం, 7. ఏ.గణేష్ రెడ్డి, 8.కె.మధుసూదన్ రెడ్డి, 9.గొంగడి ఓం ప్రకాష్ రెడ్డి, 10.ముంగి రఘుపాల్ రెడ్డి, 11.కె.జగన్నాథ్ రెడ్డి, 12.ఆర్. వెంకట్ రెడ్డి లు పాలకమండలి సభ్యులుగా నియమితులై నారు. ఈ సందర్భంగా చైర్మన్ తల్లారి మల్లేష్, వైస్ చైర్మన్

పాలకమండలి సభ్యులను ఘనంగా సన్మానించిన అధికారులు, వ్యాపారులు.

కావాలి చంద్రశేఖర్ లు మాట్లాడుతూ... రైతుల ప్రయోజనాలే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. రైతులను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, మార్కెట్ అభివృద్ధికి పాలకమండలి అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు. గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకానికి సహకరించిన నాయకులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ అధికారులతో పాటు వ్యాపారుల సంఘం ప్రతినిధులు పాలక మండలి సభ్యులకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

కార్పొరేట్ విద్య, వైద్యం దోపిడిని అరికట్టాలి

ప్రసంగిస్తున్న బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్‌పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్

చిక్కడపల్లి, డిసెంబరు 31 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పోరేట్ విద్య, వైద్య సంస్థల దోపిడిని అరికట్టాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్‌పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్ చేశారు. మంగళవారం బహూజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కమిటి సమావేశం లో ఆయన మాట్లాడుతూ తమది ప్రజా ప్రభుత్వమని చెపు తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విద్య, వైద్య దోపిడిని అరికట్టడానికి ఒక ప్రత్యేక చట్టం చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ విద్య, వైద్యం సామాన్యులకు అందుబాటులోకి తేవాలని దండి వెంకట్ డిమాండ్ చేశారు. ప్రైవేట్ కార్పోరేట్ విద్య వైద్యం ప్రజల రక్తమాంసాలతో వేలాది కోట్ల రూపాయల లాభాలను పొందు తున్నారని తెలిపారు. విద్య వైద్య సంస్థల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమిం చాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక మ అధ్యక్షులు నల్లా సూర్యప్రకాష్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ సిద్ది రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సబ్బని లత, ఎంఎం. గౌడ్, ఎ.శ్రీశైలం, కార్యదర్శులు వడ్ల సాయి కృష్ణ, ఎన్.ఎల్లన్న, రాష్ట్ర కోశాది కారి మారోజు సునీల్ కుమార్ అజయ్,చాట్ల పోశవ్వ అరుణ, ఎస్.డి. మహిముద్, సయ్యద్, సి.హెచ్.కళా అన్ని జిల్లాల రాష్ట్ర కమిటి సభ్యులు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి

నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డి

నిజాంపేట్, డిసెంబర్ 31, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్‌లోని శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ, నాగదేవత ఆలయ క్యాలెండర్‌ను సచివాలయంలోని తన చాంబర్లో మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదు గా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, సుఖ శాంతులతో ఉండే విధంగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ, నాగదేవత ఆలయ ధర్మకర్త మేకల నాగేష్, అబ్రహం, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోట్టిశ్రీరాములు వర్సిటి పేరు మార్పును అడ్డుకోవాలని

11 రాష్ట్రాల ముఖ్యమంత్రులు,గవర్నర్లకు లేఖలు

బేగంబజార్,డిసెంబర్ 31ప్రభాతవార్త: ఉమ్మడి రాష్ట్రం కొరకు ప్రాణ త్యాగం చేసిన అమర జీవి పోట్టి శ్రీరాములుతెలుగు యూనివర్సిటికి పేరును మార్చవద్దని ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త దేశ ప్రధాన మంత్రి,భారత రాష్ట్రపతికి,రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రులతోపాటు మరో 11 రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు రాసినట్లు తెలిపారు.ఈమేరకు ఒక ప్రకటన జారీ చేశారు.అంతేకాకుండా ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, పార్లమెంట్ కాంగ్రెస్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ ,హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్‌ఒవైసి, తెలంగాణ శాసనసభ మజ్లీస్ ప్రతిపక్ష నాయకులు అక్బరు ద్దున్ ఒవైసీలకు లేఖలు వ్రాసినట్లు బోనాలశ్రీనివాస్‌గుప్త తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం తెలుగు యూనివర్సిటికి పేరు మార్పుపై పునరాలోచన చేసే విధంగా ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరినట్లు తెలిపారు.

డ్రైనేజీ పనులు త్వరగా ప

తహసీల్దార్ విజయలక్ష్మిని సన్మానిస్తున్న భవన నిర్మాణ కార్మికులు

తహసీల్దార్‌కు సన్మానం

చిన్నకోడూరు, డిసెంబరు 31, ప్రభాతవార్త: మండలకేంద్రంలో మంగళవారం తహసీల్దార్ విజయలక్ష్మీ చేతుల మీదుగా భవన నిర్మాణ కార్మికుల మండల అధ్యక్షులు చెరుకు నారాయణ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల తహసీల్దార్ విజయలక్ష్మీని శాలువాతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ న్యాయవాది చింతల మల్లేశం,భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రతినిధులు కామ నీలయ్య, కామ లింగయ్య, ఇట్టబోయిన రవి, మహంకాళి ఎల్లం, జిట్ట శ్రీనివాస్, మచ్చ రాజమల్లయ్య, రమేష్, లింగం, ఉడుత ఐలయ్య, శంకరయ్య, రాజయ్య, మల్లేశం పాల్గొన్నారు.

నేరాల, ఘోరాల తెలంగాణగా మారుస్తున్న కాంగ్రెస్ సర్కారు

మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట అర్బన్, డిసెంబరు 31, ప్రభాతవార్త : గత కెసిఆర్ ప్రభుత్వంలో అభివృద్ధి శరవేగంగా జరిగి బంగారు తెలంగాణ ఉన్న రాష్ట్రాన్ని సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నేరాల, ఘోరాల తెలంగాణగా మార్చే ప్రయత్నం చేస్తుందని బిఆర్ఎస్ నాయకలు పాల సాయిరాం అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండు భూపేష్‌తో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ఆలన, పాలన, భద్రత, అభివృద్ధి, సంక్షేమం అనే నినాదాలు ఉండేవని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమం,భద్రత కరువైందన్నారు. ప్రజలకు భద్రత కల్పించడంలో కాంగ్రెస్ సర్కారు పూర్తిగా విఫలమైందన్నారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ప్రజా వ్యతిరేకతను చవిచూస్తుందన్నారు. సమయం వచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.సమావేశంలో నాయకులు మోయిజ్, సయ్యద్, ఆంజనేయులు, బాబ్‌జాని,రమేష్ పాల్గొన్నారు.

బొంతపల్లిలో ఎక్స్‌రే క్యాంప్..122 మందికి పరీక్షలు

13 మందికి క్షయవాధి లక్షణాలు

టీబీ వ్యాధి నిర్మూలనకు ఎక్స్‌రే క్యాంప్ నిర్వహిస్తున్న దృశ్యం

గుమ్మడిదల, డిసెంబరు 31 ప్రభాతవార్త: టీబీ ముక్త్ గ్రామ పంచాయతీ కార్యక్రమం నేషనల్ టీబీ ఎలిమినేషన్ టీబీ అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించడం జరుగుతుంది. క్షయ వ్యాధి రహిత గ్రామం కార్యక్రమంలో భాగంగా సోమవారం బొంతపల్లి గ్రామ పంచాయతీలో ఎక్స్‌రే క్యాంప్ కార్యక్రమం నిర్వహించి, ఇందులో 122 మందికి పరీక్షలు నిర్వహించగా వీరిలో 13 మందికి క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నట్లు నిర్ధారించడం జరిగిందని మండల వైద్యాధికారి మధుకర్ తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్నవారికి తెమడ పరీక్షచేసి చికిత్స ప్రారంభించడం జరుగుతుందని, లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరూ వైద్యాధికారుల సూచనల మేరకు మందులు వాడి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేటి శ్రీనివాసరెడ్డి. కార్యదర్శి నారాయణ, ఎంపీహెచ్ఈవో శ్రీనివాస్, దేవేందర్, కృష్ణ, టీబీ డిస్టిక్ కో-ఆర్డినేటర్ చందు, టీబీ ఫీల్డ్ ఆఫీసర్ భాగ్యలక్ష్మీ, ఎంఎల్‌హెచ్‌పీ మణెమ్మ, లావణ్య, యాదమ్మ, ఆశ వర్కర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో అంటరానితనాన్ని రూపుమాపాలి : తహసీల్దార్

సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దార్ రాధ

అమీన్‌పూర్, డిసెంబరు 31ప్రభాతవార్త: సమాజంలో అంటరానితనాన్ని రూపుమాపాలని తహసీల్దార్ రాధ అన్నారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం ప్రతి నెల చివరి రోజున నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని ఐలాపూర్‌తండాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఐలాపూర్ తాండావాసులకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కల్పించారు. ఎస్సీ, ఎస్టీ జాతులను కులం పేరుతో దూషించినా, అవమానించినా చట్ట ప్రకారం శిక్షార్హులు అవుతారని తహశీల్దార్ రాధ తెలిపారు. తండావాసులు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తండాలో నిర్మించిన ఇండ్లకు ఇంటినెంబర్ ఇవ్వాల్సిందిగా ఆర్‌వో మధుసూదన్‌రెడ్డి, తహసీల్దార్ రాధలను తండావాసులు కోరారు. దీనికిగాను మధుసూదన్‌రెడ్డి స్పందించి ఇంటి నెంబర్‌ల విషయంపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. వార్డు కార్యాలయం అందుబాటులో ఉంటుందని, ఏమైనా సమస్యలుంటే ఫిర్యాదు చేయాలని చెప్పుకొచ్చారు. ఎస్ఐ దుర్గయ్య మాట్లాడుతూ ఐలాపూర్, ఐలాపూర్ తాండాలో ప్రతి రోజు రాత్రి 12 గంటల నుంచి 3 గంటల వరకు పోలీస్ పెట్రోలింగ్ చేయడం జరుగుతుందని, 100 డయల్ చేస్తే వెంటనే ఘటన స్థలానికి చేరుకుంటున్నామని ఆయన తెలిపారు. తండావాసుల సహకారం ఉంటే ఉన్నతాధికారితో మాట్లాడి ప్రతి గల్లీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వో మధుసూదన్ రెడ్డి, ఎలక్ట్రిక్ ఏఈ రామకృష్ణ, ఆర్ఐ రఘునాథరెడ్డి, ఎస్ఐ దుర్గయ్య, స్థానిక సిబ్బంది, తండావాసులు పాల్గొన్నారు.

కొనసాగనున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే

సిర్గాపూర్, డిసెంబరు 31, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పనులు పూర్తి కానందున జనవరి 1వ తేదీనుంచి సర్వే పనులు కొనసాగుతయని ఎంపిడిఓ మల్సూర్ నాయక్ తెలిపారు. అవకాశాన్ని అర్హులైన పేద వారు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ మల్సూర్ నాయక్ మండల ప్రజలకు సూచించారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేసిన మాజీ ఎమ్మెల్యే

మనూర్, డిసెంబరు 31, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎల్గోయి గ్రామానికి చెందిన షబ్బీర్ మియా అనారోగ్యానికి గురైనట్లు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి మెరుగైన చికిత్స అందుకునేందుకు రూ. 60 లక్షల సిఎంఆర్ఎఫ్ పథకంలో మంజూరు చేయించి మంగళవారం బాధితులకు ఎల్ఓసిని అందచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు విఠల్‌రావుపాటిల్, మాజీ జడ్పీటిసి ఆంజనేయులు సేట్, మాజీ ఎంపిపి ఉపాధ్యక్షులు సాయిరెడ్డి, నాయకులు సమీ, వడ్ల సంగన్న, అఫ్జల్, నాగిరెడ్డి, విఠల్, మహమ్మద్, రఫీ పాల్గొన్నారు.

అర్చకులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఉపేందర్‌శర్మ

మాట్లాడుతున్న ఉపేందర్‌శర్మ

కొమురవెల్లి, డిసెంబరు 31, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ప్రమఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయాన్ని తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గంగు ఉపేందర్‌శర్మ మంగళవారం సందర్శించారు. ఆయనకు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వీరశైవ ఆగమ వేద పాఠశాల విద్యార్థుల వేద ఆద్యాయమును పరిశీలించారు. ఆలయ ఈవో బాలాజీ శర్మ పదవీ విరమణ పొందడంతో ఆలయ అర్చకులు, దేవాలయ సిబ్బందితో కలిసి వేద ఆశీర్వచనం నిర్వహించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గంగు ఉపేందర్ మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. రాష్ట్రంలోని 16 వేల దేవాలయాల అర్చకుల, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలన్నారు. కారుణ్య నియామకాలు పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. అర్చకులకు పే స్కేల్స్ అమలు పరుస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సమావేశంలో జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షులు కలకుంట్ల వెంకట నరసింహాచార్యులు, మతైక సంఘం అధ్యక్షులు కృష్ణమాచార్యులు, తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి దేవాలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టగొడుగుల సాగు పద్ధతులను, వివరాలను వీక్షిస్తున్న రైతులు తదితరులు

పుట్టగొడుగుల సాగు పై రైతులకు అవగాహన

నర్సాపూర్ డిసెంబరు 31, ప్రభాతవార్త : పట్టణంలోని రైతు వేదికలో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పుట్టగొడుగుల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్(ప్లాంట్ పాథాలజీ) డాక్టర్ ఎం.ప్రమీల మాట్లాడుతూ రైతులు పుట్టగొడుగుల సాగుపై దృష్టి సారించాలన్నారు. పుట్టగొడుగుల సాగు ఏ విధంగా చేయాలో రైతులకు వివరంగా తెలియజేశారు. పుట్టగొడుగుల పంటతో రైతులకు అధిక దిగుబడి వచ్చి లాభాలు చేకూరుతాయని ఆమె అన్నారు. ఈ సందర్భంగా రైతులు ఈ సాగు పై పలు సందేహాలు అడుగగా రైతులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దీపిక,జిల్లా రైతు రక్షణ సమితి ముఖ్య సలహాదారు మిర్యాల చంద్రశేఖర్, వ్యవసాయ విస్తరణ అధికారులు చంద్ర వేణి, నిరోష, దుర్గాప్రసాద్, రవి వర్మ రైతులు తదితరులు పాల్గొన్నారు.

మెటల్‌కుంటలో ఘనంగా క్రిస్మస్ పార్టీ వేడుకలు

న్యాల్‌కల్, డిసెంబరు 31, ప్రభాతవార్త: మండల పరిధిలోని మెటల్‌కుంట గ్రామ శివారులోని మార్టిన్ ఫామ్ హౌజ్‌లో సోమవారం రాత్రికి క్రిస్మస్ పార్టీ వేడుకలను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. గ్రామ మాజీ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం మాజీ ప్రధాన కార్యదర్శి పీటర్ రాజు ఆధ్వర్యంలో కొనసాగిన వేడుకలకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మాజీ కార్పోరేషన్ చైర్మన్ వై నరోత్తం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, జహీరాబాద్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గుండంగారి తిరుపతిరెడ్డి, హద్నూర్ సొసైటీ డైరెక్టర్ యంఆర్ ప్రవీణ్‌కుమార్, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసి సభ్యులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను పరిశీలించి మున్సిపల్ చైర్మన్

రోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్

నారాయణఖేడ్ టౌన్, డిసెంబరు 31, ప్రభాతవార్త: మున్సిపల్ పరిధిలోని మంగల్‌పేట్‌లోని 2,3వ వార్డులలో నిర్మిస్తున్న మురుగుకాల్వలు,రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌స్వరూప్ శెట్కార్ పరిశీలించారు. రోడ్డు, ముగరుకాల్వలు నాణ్యతతో నిర్మించాలని బాధితులకు చైర్మన్ సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సేట్, మున్సిపల్ కమీషనర్ తదితరులు ఉన్నారు.

శ్రీవాణి పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు

న్యాల్‌కల్, డిసెంబరు 31, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని శ్రీవాణ విద్యాలయంలో మంగళవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు నూతన సంవత్సరం వేడుకలను ముందస్తుగా ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఆట పాటలతో వేడుకలను సందడిగా జరుపుకున్నారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రంగు రుంగులతో ముగ్గులను వేయడంతో పాటు 2025 న్యూఇయర్ ఆకారంలో విద్యార్థులు కూర్చుని వినూత్నంగా నూతన ఆంగ్ల సంవత్సరానికి వెల్‌కమ్ చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న విద్యార్థులు

శ్రీఎల్లమ్మకు తల్లికి బోనాలను ఊరేగింపుగా తీసుకెళుతున్న మహిళలు

గొల్లపల్లిలో ఘనంగా బోనాల ఊరేగింపు

నర్సాపూర్, డిసెంబరు 31, ప్రభాతవార్త : మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో మంగళవారం బిజెపి నాయకులు వాల్‌దాస్ రాధా మల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో శ్రీఎల్లమ్మ తల్లికి బోనాల ఊరేగింపును భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పుష్య మాసం ఆరంభంలోనే శ్రీఎల్లమ్మ తల్లికి బోనాలు తీయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ సంవత్సరం కూడా శ్రీ ఎల్లమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో ఒడిబియ్యాన్ని సమర్పించి బోనాలు ఊరేగించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

హన్మంతాపూర్‌లో నల్ల పోచమ్మ జాతర

నర్సాపూర్, డిసెంబరు 31. ప్రభాతవార్త : పట్టణంలోని ఒకటో వార్డు హన్మంతాపూర్‌లో మంగళవారం శ్రీనల్లపోచమ్మ జాతర ఘనంగా ప్రారంభమైంది. నల్లపోచమ్మ జాతరకు ముఖ్యఅతిథిగా నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ గురుస్వామి దుర్గప్పగారి అశోక్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పూజారి హరిప్రసాద్‌శర్మ వేద మంత్రోచ్చరణల మధ్య అశోక్‌గౌడ్ శ్రీనల్లపోచమ్మ దేవికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు హటకర్ సమావేశం

నారాయణఖేడ్ టౌన్, డిసెంబరు 31, ప్రభాతవార్త: ఈ నెల 1వ తేదీన పట్టణంలో హటకర్ సమాజం సమావేశాన్ని ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు సమాజం అధ్యక్షులు, న్యాయవాది సంజీవ్‌రావు తెలిపారు. ఉదయం 10 గంటలకు పట్టణంలోని హటకర్ సమాజ్ కమ్యూనిటీ హాల్‌లో సమావేశం ఉంటుందన్నారు. సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరుగుతుందని, అందుకు సమాజం బాధ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సంజీవ్‌రావు సూచించారు.

పదవీ విరమణ పొందిన హెచ్ఎంకు ఘన సన్మానం

జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం బాలగోపాల్ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

జహీరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త: మండల పరిధిలోని శేఖాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన బాలగోపాల్ దంపతులను మంగళవారం పాఠశాలలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. సన్మాన కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని బాలగోపాల్‌ను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందచేసి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో మల్చల్మా జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిత కాంబ్లె, పిఆర్‌టియు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ తులసీరామ్‌రాథోడ్, రాజు, మల్లన్న, యండి జియాఉద్దీన్, ఓంకార్ స్వామి, గుణావతి, పుష్పలత, సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

లాంగ్‌జంప్‌లో సాయితేజకు బంగారు పతకం

సంగారెడ్డి మున్సిపాలిటీ డిసెంబరు 31, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్పులో భాగంగా వరంగల్‌లో జరుగుతున్న సీఎం కప్పు అండర్ 16 బాలుర లాంగ్ జంప్ విభాగంలో, సంగారెడ్డికి చెందిన కొన్యాల సాయితేజ బంగారు పతకాన్ని సాధించాడని జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ, జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఎండి జావేద్ అలీ తెలిపారు. కొన్యాల సాయితేజ బంగారు పతకాన్ని సాధించడం పట్ల కౌన్సిలర్ మహమ్మద్ సోహెల్‌అలీ అభినందించారు.

బ్యూటీషియన్ కోర్సుపై విద్యార్థులకు అవగాహన

చిన్నశంకరంపేట,డిసెంబరు31,ప్రభాతవార్త: చిన్నశంకరంపేట పట్టణంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు మంగళవారం నాడు బ్యూటిషీయన్ కోర్సుపై అవగాహన కల్పించారు. ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు బ్యూటి పార్లర్ నిర్వహణపై అవగాహన కల్పించారు. మండల కేంద్రంలోని హర్షిక బ్యూటి పార్లర్‌లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బ్యూటిషీయన్ అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

4 నుంచి శ్రీమరకత మల్లికార్జునస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

నర్సాపూర్ డిసెంబరు 31, ప్రభాతవార్త : నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీకేతకి భ్రమరాంబిక సమేత శ్రీమరకత మల్లికార్జున స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 4 నుంచి 8 వరకు నాలుగు రోజులపాటు కొనసాగనున్నట్లు యాదవ సంఘం సభ్యులు తెలిపారు. మంగళవారం శ్రీమరకత మల్లికార్జున స్వామి ఆలయంలో వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈనెల 4న అభిషేకం, రుద్రయాగం, పూర్ణాహుతి, 5న గంగకు వెళ్లడం, 6న దేవుని లగ్నం, అగ్నిగుండాలు, సామూహిక బోనాల ఊరేగింపు, 7న అభిషేకం, నాగవెల్లి 8న సుప్రభాత సేవ, రేణుక ఎల్లమ్మ దేవికి అభిషేకం, ఎల్లమ్మకు బోనాల ఊరేగింపు, తీర్థప్రసాద వితరణవంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో పూజారి, రాజ పురోహితులు గౌడచర్ల హరికృష్ణశర్మ పౌరోహిత్య వైదిక నిర్వహణలో ఘనంగా పూజా కార్యక్రమంలో జరపబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా నాలుగు రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. వార్షిక మహోత్సవాలకు నర్సాపూర్‌తోపాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ యాదవ సంఘం సభ్యులు మాచునూరి రాములు యాదవ్, ఎర్రగోళ్ల మురళీధర్‌యాదవ్, వనముల నరేష్‌యాదవ్, బుచ్చేష్‌యాదవ్, మాచునూరి మల్లేష్‌యాదవ్, మాచునూరి రాజుయాదవ్, శ్రీశైలంయాదవ్, ఎద్దు మల్లేష్‌యాదవ్, సురేష్‌యాదవ్, ఆశన్నగారి దేవేందర్ యాదవ్, ఎద్దు రమేష్‌యాదవ్, నవీన్‌యాదవ్, లక్ష్మణ్‌యాదవ్, మల్లేశంయాదవ్, శ్రీకాంత్‌యాదవ్, రజినీకాంత్‌యాదవ్, గౌడి మల్లేష్‌యాదవ్, గౌడి ముత్యాలు, కొత్త శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరిస్తున్న యాదవ సంఘం సభ్యులు తదితరులు

5న జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం

కార్యవర్గ ప్రమాణ సీకారోత్సవం

-హాజరు కానున్న మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలు

నారాయణఖేడ్ టౌన్, డిసెంబరు 31, ప్రభాతవార్త: జనవరి 5వ తేదీన జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా వీరశైవ సమాజం ఒక ప్రకటనలో పేర్కొంది. 5వ తేదీ ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి మంజీర ఆసుపత్రి రోడ్డులోని జెఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగే కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర్, జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, జిల్లా ప్రధానకార్యదర్శి ఓంకార్ రాజేశ్వర్, జిల్లా కార్యవర్గ సభ్యులు నవీన్, బిఎస్ వీర్‌వెట్టి, బస్వరాజ్, రాజప్పపాటిల్, నాగ్‌శెట్టి, సతీష్ శెట్కార్ తదితరులు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేసిన ఎంపి శెట్కార్

మనూర్, డిసెంబరు 31, ప్రభాతవార్త: మండల పరిధిలోని బోరంచ గ్రామానికి చెందిన పీరయ్య అనారోగ్యానికి గురైనట్లు తెలుసుకున్న ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన చికిత్స అందుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంలో 2 లక్షల రూపాయల ఎల్ఓసిని మంజూరు చేయించి మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందచేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షులు రవీందర్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ సభ్యులు, మాజీ ఎంపిటిసి సభ్యులు రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కొండపాక, డిసెంబరు 31, ప్రభాతవార్త : సిఎం సహాయ నిధి పేదలకు వరం అని కొండపాక బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం దుద్దెడ గ్రామానికి చెందిన ఎల్తూరి రాజు కొంత కాలం క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారని తెలిపారు. గాయపడిన అతడికి సిఎం సహాయనిధి నుండి రూ॥ 60 వేలు మంజూరు కాగా లబ్ధిదారుడికిని ఆ చెక్కును నూనె కుమార్ అందించారు. అనంతరం అయన మాట్లాడుతూ కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం చేయించుకున్న పేదలను ప్రభుత్వం సిఎం సహాయ నిధితో ఆదుకుంటుందన్నారు. కార్య క్రమంలో చిక్కుడు భాను, పల్లె బాబు,ఎండి ముగ్దుమ్, మెరుగు నాగరాజు, అంజి, తలారి ప్రేమ్‌చంద్, మెరుగు శ్రీనివాస్, పంచాల నర్సింలు, సుధాకర్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

కొండపాక, డిసెంబరు 31, ప్రభాతార్త : కుకునూరుపల్లి మండలం కోనాయిపల్లి గ్రామానికి చెందిన దున్నపోతుల పోచ్చవ్వ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ మిట్టపల్లి వసంత రుషి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ॥8 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సహాయం చేయడంలోనే నిజమైన తృప్తి లభిస్తుందన్నారు. ఆయనవెంట దున్నపోతుల రాజు, శ్రీకాంత్, గూడెపు కర్ణాకర్, ముష్ణం సన్నిగౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తున్న విద్యార్థులు

సిద్దిపేట అర్బన్, డిసెంబరు 31, ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని భారత్‌నగర్ శ్రీవాణి స్కూల్‌లో మంగళవారం నూతన సంత్సవర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి 2025 నూతన సంవత్సరాని ఆహ్వానం పలుకుతూ పాఠశాలలోని విద్యార్థులు 2025 నూతన సంవత్సర అక్షరాలతో శుభాకాంక్షలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సి.హెచ్.సత్యం మాట్లాడుతూ ఈ యేడు జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. నూతన సంవత్సరంలో మంచి పనులకు శ్రీకారం చుట్టాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృపాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అపోలో కళాశాలలో...

హుస్నాబాద్ టౌన్, డిసెంబరు 31, ప్రభాతవార్త : పట్టణంలోని అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మంగళవారం ముందస్తు నూతన సంవత్సర వేడుకలను కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ వేముల గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల యాజమాన్యం అధ్యాపక బృంధంతో కలసి విద్యార్థులు కేక్ కటిచేసి శుభాకాంక్షలు తెలుపుకుని స్వీట్లు పంపిణీ చేశారు. గణేష్ మాట్లాడుతూ విద్యార్థులు గడిచిన సంవత్

రైల్వేవంతెన రోడ్డు మరమ్మతుకు మంత్రికి వినతి

రైల్వేవంతెనరోడ్డుకు మరమ్మతు పనులుకు రాష్ట్ర రోడ్లుభవనాలశాఖ మంత్రి కె.వెంకటరెడ్డికు వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి గణేశ్ యాదవ్

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 31, ప్రభాతవార్త: పోచారంమున్సిపల్ యంనంపేట్‌లోగల రైల్వే వంతెనపైరోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని కోరుతూ మున్సిపల్‌కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి మెట్టు గణేశ్‌యాదవ్ రాష్ట్ర రోడ్లుభవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మంగళవారం కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. రైల్వేవంతెన రోడ్డులో పలుచోట్ల గుంతలు ఏర్పడిన దృష్ట్యా ప్రయాణికులు తరచూ ప్రమాదాలబారిన పడుతున్నారని మంత్రిదృష్టికి తెచ్చారు. సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే రోడ్డును పరిశీలించి మరమ్మతు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈసందర్భంగా గణేశ్ యాదవ్ మంత్రికి శాలువాకప్పి అభినందనలు తెలిపినట్లు పేర్కొన్నారు.

ఎవరి హక్కులకు భంగం కలిగించొద్దు

-ఎస్సై అబ్దుల్ గఫార్

పౌరహక్కులదినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్సై అబ్దుల్‌గఫార్

కోట్‌పల్లి, డిసెంబరు 31, ప్రభాతవార్త: సమాజంలో ఎవరిహక్కులను భంగం కలిగించొద్దని కోట్‌పల్లి ఎస్సై అబ్దుల్‌గఫార్ అన్నారు. మంగళవారం కోట్‌పల్లి మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పౌరహక్కులదినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, హక్కులకు భంగం కలిగించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. గ్రామాల్లో కుల,మత,వర్ణభేదం, వివక్ష, అంటరానితనం రూపుమాపాలన్నారు. ప్రజలందరూ తమహక్కులపై అవగాహన పెంచుకోవాలన్నారు. గ్రామాల్లో కుల వివక్షత ఏమైనా ఉంటే వెంటనే అధికారులకు తెలియజేస్తే అధికారులు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో ఆర్ఐ భాగ్యలక్ష్మి, ప్రొఫెషనల్ ఎస్సైలు వేణు, తిరుమలేష్‌యాదవ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తసంవత్సరం ఒట్టు గట్టుమీదనా గట్టెక్కెనా..

నవాబుపేట, డిసెంబరు 31, ప్రభాతవార్త: నేటితో క్రొంగొత్త ఆశలతో, ఆశయాలతో నూతన సంవత్సరం 2025 లోకీ అడుగిడినాము. గడిచిన తీపిగుర్తులను మదిలో దాచుకుని కొత్తవాటిని మదిలో నిలుపుకుని స్వాగతిస్తున్న నూతన సంవత్సరంలో కోరిన ప్రతి మంచి కోరిక నెరవేరాలని కోరుకుందాం.

అయితే కొందరు తమజీవితాల్లో మార్పు రావాలని అందుకు అడ్డంకులుగా ఉన్న చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని స్వీయనియంత్రణలో భాగంగా తమతమ ఇష్టదైవాలమీదా, ఇష్టమైన వ్యక్తులపైనా త్రికరణశుద్ధిగా ఒట్టువేసి వారినుండి చెడును దూరం చేసుకువాలనే దృఢసంకల్పంతో నిర్ణయాలు తీసుకోవడం ప్రతిఏటా శపథంచేయడం రివాజు.

తమజీవితాల్లో మంచి జరగాలని తీసుకునే ఈ నిర్ణయాన్ని తుచతప్పక పాటించి అనుకున్నది సాధించేవారు ఉన్నారు. ఒట్టునుతీసి గట్టుమీదపెట్టి ఎప్పటిలాగే పాత పద్ధతిలో ఏడాది పూర్తిచేసి మరో రెండురోజుల్లో నూతనసంవత్సరం ప్రవేశించేనాటికి ఈసారి ఇదివరకులాగా కాదు అంటూ ఎవ్వరికివారే ధైర్యం తెచ్చుకుని మరోసారి గట్టిగా ఒట్టు వేసుకునేవారు ఉన్నారు. ఈనేపథ్యంలో ఒట్టును సఫలం చేసుకునేవారు ఉన్నారు. వారిలో మార్పురావాలని పదేపదే అనుకున్నప్పుడు ఏదో ఒకసుముహూర్తాన తథాస్తు దేవతల అనుగ్రహానికి గురైనా ఆశ్చర్యం లేదు. తలంపు మంచిదైనప్పుడు తప్పక నెరవేరుతుందనే సత్యాన్ని ఎందరో రుజువు చేసిన సందార్భాలు లేకపోలేదు. ముఖ్యంగా మద్యం సేవించడం, పొగతాగడం, ఇతరాత్ర చెడువ్యసనాలకు అలవాటుపడి ఆది తప్పు అని తెలుసుకోవడంతోనే గత చేదు అనుభావలనుండి బయటపడాలన్న నిర్ణయమే సాకారం కావలని వేసుకునే ఒట్టు తనకు తానుగా చెప్పుకునే స్వీయ తీర్పుగా భావించవచ్చు.

చెడు వ్యపనాలకు దూరం కావడానికే కాకుండా నూతన సంవత్సరంలో భవిత కోసం తీసుకునే నిర్ణయాలు కూడా ఈ నూతన సంవత్సరం ప్రవేశంతో ముడిపడి ఉంటాయి. అనుకున్న పనులు నికచ్చిగా నెరవేర్చుకుని సాధించిన వారు లేకపోలేదు. నిర్ణయం నీదైనప్పుడు పాటించే పటిమను అలవరుచుకుంటే వేసిన ఒట్టును నిలబెట్టుకోవడం గగణమేమి కాదన్న ధృఢ సంకల్పంతో ముందుకు సాగితే ఫలితం రాకమానదు. నూతన ఉత్తేజంతో నూతన సంవత్సరాన్ని ఆస్వాధించుకునే అవకాశం లేకపోలేదు. ఒట్టును గట్టుమీద పెట్టకుండా గాడిలో పెట్టి సాధించాలి. ఈ నూతన సంవత్సం ఎంతమంది ఒట్టు వేసుకున్నారో వారందరు కళలను సాకారం చేసుకోవాలి. మరీ ఎంతమంది సాధిస్తారో ఎంతమంది ఒట్టును తీసిగట్టుమీద పెడతారో కాలమే నిర్ణయించాలి.

ఆధ్మాత్మికచింతన అలవర్చుకోవాలి

బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి

పడిపూజలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి

మహేశ్వరం, డిసెంబరు 31, ప్రభాతవార్త: ప్రతిఒక్కరూ ఆధ్మాత్మిక చింతన అలవర్చుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం మండల పరిధిలోని కల్వకోలు గ్రామంలో కాసాని శేఖర్‌గౌడ్ స్వామి పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. గురుస్వాముల చేతుల మీదుగా అయ్యప్ప స్వామీ మహాపడిపూజా కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మానసిక ప్రశాంతత దైవస్థానంలోనే దొరుకుతుందన్నారు.గురుస్వాములు స్వామివారి తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి క్రమశిక్ష కమిటీ సభ్యులు ప్రతాప్, జిల్లా జనరల్ కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేష్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మార్గం అనుసరణీయం

సేవాలాల్ ఆలయానికి పాలరాతి విగ్రహాన్ని అందించిన శ్రీను నాయక్

ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కును అందజేస్తున్న శ్రీను నాయక్

షాద్‌నగర్, డిసెంబరు 31, ప్రభాతవార్త: పట్టణంలోని టీచర్స్‌కాలనీలోగల సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మేరామమాత గుడి ప్రాంగణంలో సంత్ శ్రీసేవాలాల్ మహారాజనదేవాలయ నిర్మాణంలో భాగంగా సేవాలాల్ పాలరాతి విగ్రహాన్ని విరాళంగా ఇస్తున్నట్లు గిరిజననేత, కాంగ్రెస్ పార్టీ గిరిజనవిభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీను నాయక్ తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతులమీదుగా ఆయనకమిటీ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనునాయక్‌ను ఎమ్మెల్యే శంకర్ అభినందించారు. గిరిజన హక్కుల కోసం ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటూ సేవాలాల్ ఆశయసాధన కోసం ముందుకెళ్తూ, గిరిజనజాతి ఐక్యత కోసం గిరిజనులు అందరూ ఐక్యంగా ఉండాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. కార్యక్రమంలో ఆలయ పెద్దలు రాంసింగ్‌నాయక్, సిపిఐ శ్రీను, ధరంసోత్, రాజు నాయక్, గోపాల్ నాయక్, నారాయణ నాయక్, సోమ్లా నాయక్, వినోద్ నాయక్, ఈశ్వర్ నాయక్, కుమార్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ఎయిడ్ ఇండియా బోరుమోటర్ దానం

మొయినాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త: ఉన్నటువంటి నీరును అవసరానికిమించి వృథాగా వాడుకోవద్దని, వాటర్ ఎయిడ్ ఇండియా చారిటబుల్ ట్రస్టు అన్నారు, మొయినాబాద్ మండలంలోని మోత్కూపల్లి గ్రామంలో వాటర్ ఎయిడ్ ఇండియా చారిటబుల్ ట్రస్టు వారు గ్రామంలో ఉన్న బోరుబావి ఇంకిపోవడంతో ఇంకా లోతుగా బోరు బావినితీసి అందులో క్రొత్తబోరు నీటి మోటర్‌ను అంజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న యువకులు పిరంగి భాస్కర్, పేదింటి శ్రీనివాస్, కిరణ్, శ్రీకాంత్, సునీల్, మహేష్‌లు కలిసి గ్రామంలో కొంత నీటి సమస్య ఉండడంతో గతంలోవేసిన బోరుబావి అడుగంటిందని, అందరు కలిసి గ్రామసమస్యగా ఆలోచనచేసి వాటర్ ఎయిడ్ ఇండియా వారిని సంప్రతించారు, గ్రామంలో గతంలో వేసిన బోరుబావిలో సరైన నీరులేదని, దానికి తిరిగి ఏదైనా గ్రామప్రజలకు కొరవడుతున్న నీటిసమస్యలను తీర్చడానికి సొంతఖర్చులతో గ్రామంలో ఉన్న బోరుబావిని పరశీలించి దానిని ఇంకా కొంత లోతుగా డ్రిల్లింగ్ చేయడంతో సరిపడ నీరు వచ్చింది వెంటనే వారు దానికి బోరుమోటర్‌ను, నూతనపైపును, సంబంధిత పరికరాలను దాదాపు లక్షరూపాయలు ఖర్చుచేసి నూతన మోటర్‌ను బిగించారు. మోటర్ నుండి నీరు వస్తుండడంతో గ్రామప్రజల సంతోషం వెల్లువెత్తింది. ఈసందర్భంగా గ్రామయువకులైన భాస్కర్, పేదింటి శ్రీనివాస్, కిరణ్, శ్రీకాంత్, సునీల్, మహేష్‌లను అభినందించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



కేలి మృతదేహంవద్ద సంతాపం వ్యక్తంచేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

అధైర్యపడొద్దు అండగా ఉంటాం

-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, డిసెంబరు 31, ప్రభాతవార్త: నందిగామ మండలం సిడితండాకు చెందిన మండల కాంగ్రెస్ ఎస్టి సెల్ అధ్యక్షుడు పి.శ్రీనునాయక్ కుటుంబసభ్యులను మంగళవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరామర్శించారు. శ్రీనునాయక్ తల్లి మృతిచెందారన్న సమాచారం తెలిసిన ఆయన సిడితండా చేరుకొని కేలి మృతదేహానికి పూలమాలవేసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈసందర్భంగా శంకర్ మాట్లాడుతూ అధైర్యపడొద్దు, అండగా ఉంటామని శ్రీనునాయక్, లింబియానాయక్, శంకర్‌నాయక్ కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట ఉమ్మడిమండలాల మాజీ ఎంపిపి ఎం.శివశంకర్‌గౌడ్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు, మార్కెట్‌కమిటీ వైస్ చైర్మన్ బాబార్ ఖాన్, మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, కృష్ణారెడ్డి, పసుల బుచ్చయ్య, ఎం.అంజన్‌గౌడ్, రాజు, తులసి రామ్, కిషన్‌నాయక్, రూప్ సింగ్, మంకాల శ్రీశైలం, విజయ్‌నాయక్, ముదావత్ గబ్రు చౌహాన్, చందర్, ఆకుల జ్ఞానేశ్వర్, అంబటి ప్రభాకర్, సురేష్, జింకల జంగయ్య, రవీందర్ గౌడ్, ఆవుల శివ, తోట మహేందర్, మహబూబ్ ఉన్నారు.

గురువారెడ్డిని సన్మానించిన బిజెపి శ్రేణులు

గజ్వేల్ టౌన్, డిసెంబరు 31, ప్రభాతవార్త: బిజెపి రాష్ట్రనాయకుడు ధరం గురువారెడ్డిని గజ్వేల్ బిజెపి కార్యాలయంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్ పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా సన్మానించారు. మంగళవారం గురువారెడ్డి జన్మదినం పురస్కరించుకొని మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మనోహర్ యాదవ్ మాట్లాడుతూ ధరం గురువారెడ్డి ప్రజా సమస్యలపై పోరాడుతూ, నిత్యం ప్రజా సేవలో మమేకమై మంచి గుర్తింపు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కుడిక్యాల రాములు, నాగు ముదిరాజ్, బారు అరవింద్, కాశమైన సందీప్, మల్లేశం, ఏగొండ పాల్గొన్నారు.

ఆలయభూములు అన్యక్రాంతం కాకుండా చూడండి

డిఆర్‌వోకు వినతిపత్రం అందజేస్తున్న చేగూరు జనజాగృతి కార్యకర్తలు

-హిందూ జనజాగృతి సమితి సభ్యుల మొర

నందిగామ, డిసెంబరు 31, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని హిందూ దేవాలయాల భూములు అన్యక్రాంతం కాకుండా చూడాలని నందిగామ మండలం చేగూర్ గ్రామానికిచెందిన హిందూ జనజాగృతిసమితి కార్యకర్తలు జిల్లా డిఆర్ఓకు వినతిపత్రం అందజేశారు. సోలార్‌ప్లాంట్ల కోసం 231ఎకరాల దేవాలయభూములు సేకరించడాన్ని విర మించుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఠాకూర్ రఘు, వీర్‌సింగ్, లోకేష్, వడ్ల శేఖర్, ఖుషి, శివాచారి పాల్గొన్నారు.

పిఎసిఎస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

శంకర్ పల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త: శంకర్‌పల్లి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో పిఎసిఎస్ 2025 నూతన క్యాలెండర్ ను సొసైటీ ఛైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు తగు సూచనలు సలహాలు అందజేసే విధంగా పిఎసిఎస్ క్యాలెండర్ రూపొందించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ సంజీవరెడ్డి, డైరెక్టర్లు, మాజీ ఎంపీపీ, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేకపూజలు

శామీర్‌పేట, డిసెంబరు 31, ప్రభాతవార్త: శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో జరిగిన ప్రత్యేకపూజా కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు, అయ్యప్ప మాలధార స్వాములు కూడా పాల్గొన్నారు. ఆలయం వద్ద స్థానిక గౌడసంఘం వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. అయ్యప్ప మాలధార భక్తులకు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన మండలపూజ

ఘట్‌కేసర్, డిసెంబరు 31, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి దేవాలయంలో మంగళవారం శ్రీవిఘ్నేశ్వర, శివలింగ, నాగమాత మండలపూజా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. నూతనంగా ప్రతిష్ఠించిన విగ్రహాలకు అభిషేకంచేసి వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య మండలపూజాది కార్యక్రమాలు జరిపారు. శ్రీనాగ లింగేశ్వరస్వామి, గణపతి, నాగదేవతల మండల పూజకు సంబంధించి హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. విగ్రహదాతలు కె.రమేశ్ దపంతులు అభిషేక, హోమంలో పాల్గొన్న అనంతరం గోమాతకు పూజలుచేసి గోదానం చేశారు. భక్తులువిచ్చేసి హోమాదిపూజలను తిలకించి స్వామిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో ఆచార్య అంబారీపేట వరదరాజులు. విగ్రహదాతలు కె.రమేశ్, సునీత దంపతులు, యజ్ఞాచార్యులుశ్రీరంగంహరీష్,ఆచార్యులుర్యాలీ సీతారామాంజనేయశర్మ, ఆలయధర్మకర్తలు కంట్లం గౌరీశంకర్, శివకుమార్ పాల్గొన్నారు.

నటన, దర్శకత్వం నాకు రెండు కళ్లు

-సిని, టివి, రంగస్థలనటి, దర్శకురాలు డా.శ్రీజ సాదినేని

శ్రీజయా ఆర్ట్స్ ఇరవైఒకటవ వార్షికోత్సవ సందర్భంగా డా.శ్రీజ సాదినేని

చేవెళ్ల, డిసెంబరు 31, ప్రభాతవార్త: నాటక రంగంలో బాలనటిగా అడుగుపెట్టి, వందల నాటకాలు, వేల ప్రదర్శనలు ఇస్తూ, కళా ప్రస్థానం కొనసాగిస్తూ, నటిగా, రచయిత్రిగా, దర్శకురాలిగా అవార్డులు, రికార్డులు సాధించడం అదృష్టమని, ఇదంతా నటరాజు ఆశీర్వాదమని, నటన, దర్శ కత్వం నాకు రెండుకళ్ళు అని సిని, నాటక నటి, రచయిత్రి,దర్శకురాలు డా.శ్రీజ సాదినేని అన్నారు. సోమవారం తమసొంత సంస్థ శ్రీజయా ఆర్ట్స్ ఇరవైఒకటవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాట కరంగంమీద మమకారంతో 2003 డిసెంబర్ 30న శ్రీజయా ఆర్ట్స్ సాంస్కృతిక సంస్థను స్థాపించి స్వీయ నిర్మాణ దర్శకత్వంలో 33 తెలుగునాటికలు, నాటకాలు రూపొందించిన శ్రీజ కళారంగ ప్రయాణంలో ఎదురైన సవాళ్లను, సమస్యలను ఎంతో ధైర్యంగా అధిగమించి ఇప్పటివరకూ రెండువేల మందికి పైగా విద్యార్థులకు నటనలో శిక్షణ ఇచ్చి నాటక, టివి, సినీ రంగాలలో అవకాశాలు కల్పించినందుకు ఎంతో గర్వంగా ఉంది అని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆటుపోట్లను అధిగమించి అత్యంత క్రమశిక్షణతో సంస్థను నడిపించానని, నటనపట్ల ఆసక్తికలిగిన విద్యార్థులకు శిక్షణ ఇచ్చి వారితో నాటక ప్రదర్శనలు ఇప్పించానని ఆమె చెప్పారు. ఆడపిల్ల అనుకున్నది ఒంటరిగా సాధించాలంటే ఈ సమాజంలో ఎంతకష్టమో చిన్నతనం నుండి చూస్తున్నానని అయినా పోరాటపటిమ వదల కుండా నా సంస్థను ఈస్థాయికి తీసుకుని వచ్చానని అన్నారు. నిజమైన అభిమానంతో సహకరించిన శ్రీజయా ఆర్ట్స్‌సంస్థ సభ్యులకు శ్రీజ ధన్యవాదాలు తెలిపారు.

తనకు ఆదర్శంగా నిలిచిన గురువులకు, తనను తీర్చిదిద్దిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు, తన శిక్షణ ద్వారా ఎదిగి నాటక, సినీ, డబ్బింగ్ రంగాలలో కొనసాగుతున్న తనశిష్యులకు అభినందనలు తెలిపారు. ఇంత కాలం నాటక రంగానికి సేవలు అందించిన తాను ఈ నూతన సంవత్సరం నుండి సినీరంగంలో రచయిత్రిగా, దర్శకురాలిగా అడుగులు వేయబో తున్నట్లు ఇప్పటివరకూ 125 చిత్రాలకు అసోసి యేట్ రైటర్‌గా, 5చిత్రాలకు అసో సియేట్ డైరెక్టర్ గా, నాలుగువందలకు పైగా చిత్రా లకు, ముప్పై వెబ్‌సిరీస్‌లకు డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా పని చేసిన అనుభవంతో సినీరంగంలో ముందడుగు వేయడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపిన శ్రీజ సాదినేని అందులోనూ విజయం సాధిస్తాననే నమ్మకం, ఆత్మ విశ్వాసం ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు సినీ, నాటక ప్రముఖులు శ్రీజ సాదినేనిని అభినందించారు.

ఇందిరమ్మ మోడల్‌హౌస్ నిర్మాణానికి స్థలపరిశీలన నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

పేదల సొంతింటి కల సాకారమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు, డిసెంబరు 31, ప్రభాతవార్త: పేదల సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రవేశపెట్టిందని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం కోసం స్థల పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. మొదటి విడతలో సొంత స్థలం కలిగి ఉండి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి నిర్మాణానికి నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దళారులను ఆశ్రయించవద్దని, పూర్తి పారదర్శకతతో లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో మాడల్ హౌస్ నిర్మాణం పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో సొంతింటి కలను సహకారం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ సత్యనారాయణ, ఐలేష్, తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరణ

నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరిస్తున్న దృశ్యం

పటాన్‌చెరు, డిసెంబరు 31, ప్రభాతవార్త: శ్రీవాగ్దేవి పాఠశాలలకు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండరును బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీవాగ్దేవి విద్యా సంస్థల కరెస్పాండంట్ అంబవరం ఉదయ్ భాస్కర్ రెడ్డి ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 2025లో కొత్త ఆశలు, కొత్త ఆలోచనలతో అందరూ తలపెట్టే ప్రతీ పని విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా శ్రీ వాగ్దేవి పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, శ్రేయోభిలాషులకు కరస్పాండెంట్ ఉదయ్ భాస్కర్ రెడ్డి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

-కమిషనర్ రూరల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి స్వామి

ఎంపిపో దంపతులను సన్మానిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

మర్కుక్, డిసెంబరు 31 (ప్రభాతవార్త): ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరిగా ఉంటుందని కమిషనర్ రూరల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి స్వామి, మర్కుక్ ఎంపిడిఓ అప్జలుద్దీన్ అన్నారు. మంగళవారం మండలంలో ఎంపిపోగా విధులు నిర్వహించిన రాజలింగం పదవీ విరమణ కార్యక్రమాన్ని మండల పరిధిలోని ఎర్రవల్లి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఎంపిపో రాజలింగంను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 43 ఏళ్లుగా బాధ్యతగా విధులు నిర్వహించి అందరితో కలిసిమెలిసి ఉంటూ తోటి అధికారుల, ప్రజాప్రతినిధుల మన్ననలు పొందడమే కాకుండా ఉత్తమ ఎంపిపోగా గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. అనంతరం ఎంపిపో లింగం మాట్లాడుతూ విధినిర్వహణలో తనకు సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆరీఫా, మాజీ జెడ్‌పిటిసి యెంబరి మంగమ్మ రాంచంద్రం, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు, మాజీ సర్పంచులు భాస్కర్, మాధవి రాజిరెడ్డి, గాయత్రి బాల్‌నర్సయ్య, అశోక్, మాజీ ఎంపిటిసి ధనలక్ష్మి కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ స్వామి, కార్యదర్శులు, ఈజిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేతనాల కోసం చూస్తున్న ఉపాధి కూలీలు

-డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు

గజ్వేల్ టౌన్, డిసెంబరు 31 (ప్రభాతవార్త): గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు వేతనాల కోసం నెలల తరబడి ఎదురు చూస్తున్నారని డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు పేర్కొన్నారు. మంగళవారం ఆయన గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలలు గడుస్తున్నా చేసిన పనికి డబ్బులు రాకపోవడంతో పనికి వెళ్ళడానికి కూలీలు నిరాకరిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ కూలీలకు పెంచిన వేతనం రూ.300 పేరుకే తప్ప వచ్చిన దాఖలాలు లేవన్నారు. జాలిగామ గ్రామంలో గత మూడు సంవత్సరాల క్రితం చాకలి లచ్చయ్య, శాతం రాములు గజ్వేల్ నుండి వస్తుండగా జాలిగామ రింగ్‌రోడ్డు నుండి పెద్దఆరెపల్లి వరకు రోడ్డు పక్కన చెట్ల చుట్టూ గడ్డి చెక్కడం, నర్సరీలో ఇతర పనులు చేసి సంవత్సరాలు గడుస్తున్నా వారికి ఇంకా బకాయి పైసలు ఉన్నాయని కూలీలు తన దృష్టికి తెచ్చారని అన్నారు. ఆరు నెలల క్రితం నల్ల చెరువులో వంద మందికి పైగా కూలీలు పనిచేయగా 120 నుండి 130 రూపాయలు తప్ప మిగతా డబ్బులు ఇంకా కొంత మంది కూలీలకు మొత్తానికే రాని పరిస్థితి ఉందన్నారు. దాదాపు గజ్వేల్ మండలంలో అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి ఉందని, కేంద్ర ప్రభుత్వం పెంచిన రూ.300 కూలీలకు వచ్చే విధంగా, పెండింగ్‌లో ఉన్న డబ్బులు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూలీలు రాజలింగంగౌడ్, యాదగిరి, నర్సమ్మ, లక్ష్మి, యాదవ్వ, బీరవ్వ, పెంటయ్య, లచ్చయ్య, బాలయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బ్యాగరి వేణు